"శ్రీధర్! నువ్వు పోలీసువు కదూ!" అన్నాడు పాండురంగం హఠాత్తుగా.

తిన్న ప్లేటు కడిగేసి లోపల పెడుతున్న నేను ఉలిక్కిపడి కిచెన్‌లోంచే డ్రాయింగ్ రూమ్‌లోకి తొంగి చూశాను.

మా ఆయన మొహం పాలిపోయింది. పాండురంగం తొణక్కుండా సిగరెట్టు కాలుస్తూ పొగ రింగులు రింగులుగా వదిలాడు.

నేను భయపడినంతా అయింది. పాండురంగం ఈ ఊరు వస్తున్నాడని చెప్పినప్పుడే నేను నచ్చ చెప్పానాయనకు-"కలిస్తే పాత ఫ్రెండుగా కలవండి. డ్యూటీ మర్చిపొండి. లేదా, పోలీసులాగా వెళ్లి అతన్ని అరెస్టు చేయడానికి సహకరించండి.

అంతే కానీ ఫ్రెండులా వెళ్లి పోలీసులా ప్రవర్తించకండి. మీరు పోలీసని అతను ఏదో ఒక విధంగా కనుక్కోగలడు. అప్పుడు మీరు చిక్కుల్లో పడతారు!" అని.

"చూడు, సువర్చలా! నువ్వొక విషయం మరిచిపోతున్నావు. పాండు, నేను కలిసి మిలటరీలో పనిచేశాం. ఒకరి కోసం మరొకరు ప్రాణాలొడ్డి పోరాడాం. అదంతా గతం. ఈనాడు అతను దొంగ, హంతకుడు. సి.బి.ఐ. వాళ్లకు తలనొప్పిగా దాపురించిన ప్రబుద్ధుడు. మరి నేను? ఒక పోలీసు అధికారిని. నాకూ, సి.బి.ఐ.కీ డైరెక్టుగా సంబంధం లేకపోవచ్చు. కానీ మొత్తంగా పోలీసు వ్యవస్థలో భాగస్వాములమే కదా! సి.బి.ఐ. వాళ్లు సహకరించకుండా..."

"అసలు సి.బి.ఐ. వాళ్లు మిమ్మల్నెందుకు ఇరికించాలి, వేరే ఎవరూ దొరకనట్లు?"

"నన్నొక్కణ్నే కాదు అడిగింది. బాంక్ దోపిడీ కేసులో పాండు పాత్ర బయటపడగానే వాడి చరిత్రంతా తవ్వితీశారు. మిలటరీలో వాడితో క్లోజ్‌గా తిరిగిన వాళ్లందరినీ వెతికి పట్టుకుని అందరికీ చెప్పి ఉంచారు. ఎప్పటికో అప్పటికి పాండు వీళ్లని కాంటాక్ట్ చేయకపోడని వాళ్ల అంచనా. కరెక్టే అయ్యిందిగా!"

"అయితే అయింది లెండి. 'మీ ఊరొస్తున్నా, మీ ఇద్దరూ ఎయిర్‌పోర్టులో కలవండి' అని పాండు ఫోన్ చేయగానే మీరు సి.బి.ఐ. రంగారావుకు వెంటనే ఫోన్ చెయ్యాలా?"

"చెయ్యక తప్పదు. నా డ్యూటీ!"


నాకు తెలుసు ఈయన మహా డ్యూటీ కాన్షస్ అని. మామూలుగా అయితే ఆయన కార్యదీక్ష, చిత్తశుద్ధి, మేధాసంపత్తి చూసి గర్వపడుతూంటాను. కానీ ఈ విషయంలో మాత్రం ఆయన విజయం సాధిస్తారని నమ్మకం పోయింది నాకు. ఆర్మీలోంచి బయటకు వచ్చేశాక పాండూ, ఈయనా కలవలేదు. ఈయన పోలీసు ఉద్యోగంలో ప్రవేశించారని తెలియదు కాబట్టే పాండు ఫోన్ చేశాడు. ఈయన మిత్రద్రోహం (అతని దృష్టిలో) చేశారని తెలియగానే అతని ప్రతిక్రియ ఎలా ఉంటుందో ఊహించడానికే భయం వేసింది.

పాండు కర్కశత్వం గురించి, ఆర్మీలో అతనెంత కరకుగా శత్రుసైనికులను వధించేవాడో ఈయన ఎన్నోసార్లు చెప్పారు. అలాంటి మనిషి చేతిలో పడితే ఇంకేమైనా ఉందా?

"నేను ఇంటికొస్తానని నువ్వు ఊహించలేదు కదూ శ్రీధర్?" అంటున్నాడు పాండు.

అవును, ఎలా ఊహిస్తాం? సాయంత్రం ఎయిర్‌పోర్టులో మా ఇద్దరినీ కలవమన్నాడు. 'ఎయిర్‌పోర్టు రెస్టారెంట్‌లో తింటూండండి. మా వాళ్లొచ్చి పాండురంగాన్ని పట్టేసుకుంటారు, మీకూ ఇబ్బంది ఉండదు' అన్నాడు రంగారావు. ఈయన సరేనన్నారు.

కానీ పాండు తెలివైనవాడు. అలాంటి పబ్లిక్ ప్లేసులో గంటా, గంటన్నర ఉండటం ప్రమాదకరమని గ్రహించినట్టున్నాడు. "మీ



ఊరొచ్చి హోటల్లో తినడమేమిటి? పద, మీ ఇంటికి పోదాం!" అన్నాడు.

"సువర్చల ఇవాళ్టికి వంట ప్రోగ్రాం పెట్టుకోలేదు!" అన్నారు మా వారు గాభరాపడుతూ.

"మొగుడి బెస్ట్ ఫ్రెండ్ అడిగినా కూడానా?" అన్నాడు పాండు నాకేసి నవ్వుతూ చూస్తూ.


నేను ఇంకేం అనగలను? "భలేవారే, ఆయన మాటలకేం? రండి, కానీ దార్లో కాస్త ఆగాల్సి ఉంటుంది. కూరలూ, అవీ కొనాలి!" అన్నాను. సూపర్ మార్కెట్ కెళ్లాక వాళ్లిద్దరినీ కారులో వెయిట్ చేయమని చెప్పి రంగారావుకు ఫోన్ చేసి జరిగినది చెప్పాలని నా తాపత్రయం. చెప్పా కూడా.

"అదా సంగతి! మీరెక్కడా కనబడలేదని మా వాళ్లు ఫోన్ చేస్తే ఏమైందా అని కంగారుపడ్డాను. పాండు ఫొటో ఇక్కడ ఫైల్స్‌లో లేదు. అతన్ని ప్రత్యక్షంగా చూసినవాడు ఒకతనే ఉన్నాడు. అతను ఎయిర్‌పోర్టుకు లేటుగా చేరాడు. శ్రీధర్ కూడా మా డిపార్ట్‌మెంట్‌లో చాలామందికి తెలియదు. దాంతో ఎయిర్‌పోర్టుకు వచ్చినవాళ్లు తికమకపడ్డారు. రెస్టారెంట్‌లో కాకపోయినా ఎయిర్‌పోర్టు లాంజ్‌లో అయినా మీరూ కనబడ్డారా? అని అడిగితే అదీ సరిగ్గా చెప్పలేకపోయారు. అదృష్టవశాత్తూ మీరే ఫోన్ చేసి..."

"అది సరే, ఇప్పుడేం చేస్తారో అది చెప్పండి ముందు!"

"మీ ఇంటికి తీసుకెళ్లి డిన్నర్ పెట్టించి బయటికి పంపండి. బయటకు రాగానే మేం పట్టుకుంటాం."

"మీ సి.బి.ఐ. వాళ్లు అసలే దుడుకువాళ్లు. మా ఫ్లాట్‌లోకి చొరబడి..."



# ఎలుకల బోనులో పిల్లి!

ఎమ్బీయస్ ప్రసాద్

"... అబ్బెబ్బే... అదేం జరగదు. ఫ్లాట్‌లో మీరున్నారు. శ్రీధర్ దగ్గర ప్రస్తుతం తుపాకీ కూడా లేదు. రిపేరింగ్‌కి ఇచ్చాడట. మేం కాల్పులు మొదలెడితే పాండురంగం ఎదురు కాల్పులు జరపవచ్చు. మీ అందరికీ ప్రమాదం. ఫ్లాట్‌లోకి వస్తే ఇంకో చిక్కు కూడా ఉంది!"

"అదేమిటి?"

"శ్రీధర్ డిపార్ట్‌మెంటు వేరు కదా! మా వాళ్లెవరికీ శ్రీధర్ ఎలా ఉంటాడో తెలియదు. ఎవళ్లో ఒకళ్లిద్దరికి మాత్రమే ముఖపరిచయంట. మీ బిల్డింగు చుట్టూ కాపలా పెట్టే వాళ్లలో శ్రీధర్‌ని గుర్తు పట్టే వాళ్లుంటారో లేదో తెలియదు. ఫ్లాట్ లోపలికి వెళ్లమంటే వాళ్లు పొరపాటున ఒకరనుకుని మరొకరిని కాల్చవచ్చు."

"అమ్మబాబోయ్!"

"కంగారు పడకండి. నేనెందుకిదంతా చెప్తున్నానంటే మేం ఎలాంటి రిస్కూ తీసుకోము. నేను మా వాళ్లకు క్లియర్‌గా ఆదేశాలు ఇచ్చాను. 'పాండుకు శ్రీధర్ పోలీసని తెలియదు. మీరేదైనా హడావుడి చేసి అతనికి తెలిసేట్లు చేశారంటే శ్రీధర్‌ను నిలువునా పాతేయడానికి కూడా వెరవని మనిషి పాండు. అందువల్ల జాగ్రత్తగా ఉండండి!' అని ఒకటికి పదిసార్లు చెప్పాను."

"ఏమో మరి, అంతా మీదే భారం. మా వారి దగ్గర తుపాకీ కూడా లేదంటున్నారు. బయట మీ వాళ్లు కాపలా ఉంటారో, లేదో, లేదా ఎయిర్‌పోర్టులో చేసినట్టే ఏదైనా పొరపాటు..."

"పొరపాటు జరగదు. కావలిస్తే మీరు రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో బాల్కనీలోకి వెళ్లి చూడండి. ఒక్క విషయం. ఏదో పని కల్పించుకుని మరీ వెళ్లండి. లేకపోతే పాండురంగానికి అనుమానం రావచ్చు. ఏ అరటిపండు తొక్కో విసిరేయడానికి బయటకు వచ్చినట్టు వచ్చి..."

"అర్థమైంది లెండి..." అని ఫోన్ పెట్టేశా.

ఇంటికొచ్చే దారిలో కానీ, డిన్నర్ తయారు చేస్తున్నంతసేపూ గానీ ఆయనకు ఈ విషయాలన్నీ చెబుదామని ఎంత ప్రయత్నించినా కుదరలేదు. చిన్న ఫ్లాటు. పాండురంగానికి వినబడుతుందేమోనని భయం. అసలు ఒక్క క్షణం కూడా వదిలితేగా? ఇద్దరూ ఆర్మీ లైఫ్ గురించి ఒకటే కబుర్లు. భోజనం చేస్తూ కూడా అవే ముచ్చట్లు. భోజనాలయ్యాక సిగరెట్లు కాల్చుకుంటున్నప్పుడు 'ఇక వెళ్లిపోతాడురా బాబూ, గొడవ వదిలినట్లే' అనుకున్నాను. ఈలోగానే మా కాంప్లెక్స్‌కు ముందూ, వెనుకా కూడా సి.బి.ఐ. మనుషులు చుట్టుముట్టిన విషయం కూడా నేను కన్‌ఫర్మ్ చేసుకున్నాను. 'సీ ఆఫ్' చేయడానికంటూ అతనితో పాటు ఈయనా బయటికి వెళ్లకుండా ఉండాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ కూర్చున్నాను. ఇద్దరూ కనబడితే సి.బి.ఐ. వాళ్లు గందరగోళపడిపోతారని నా భయం.

పరిస్థితి ఇలా ఉండగా పాండురంగం ఈ

బాంబు పేల్చాడు. ఈయన పోలీసు అని కనిపెట్టేసి ఆ విషయం బాహాటంగా చెప్పేశాడు కూడా. ఎలా కనుక్కున్నాడో మరి? అదే ఆయనా అడిగారు. "ఇందాక సిగరెట్లు అయిపోయినప్పుడు నేను లేచి వెళ్లి నీ కప్‌బోర్డు లోంచి కొత్త పాకెట్ తీసుకున్నాను చూడు, అప్పుడు కనబడింది నీ పోలీసు యూనిఫామ్!"

ఈయనకు బుద్ధి లేదు. యూనిఫాం అక్కడ వదిలేయడమేం? పాండు ఇంటికొస్తాడని అనుకోలేదు. అయినా పోలీసన్నాక ఆమాత్రం ఊహించవద్దూ?.

"పోలీసు కావడం నేరమేమీ కాదుగా!" అన్నారీయన.

"అబ్బే, నేరమేమీ కాదులే, ముఖ్యంగా ఇంటి చుట్టూ పోలీసులందరినీ కాపలా పెట్టుక్కూ చున్నప్పుడు..." అన్నాడు పాండురంగం విశాలంగా నవ్వుతూ.

"అదెప్పుడు చూశావ్? నాకే తెలియదు."

"యూనిఫాం కనబడగానే అనుమానం వచ్చింది. 'సీనరీ బాగుందే' అంటూ కిటికీలోంచి బయటకు చూశాను చూడు... అప్పుడు కనబడ్డారు ఇద్దరు. తుపాకులు కూడా ఉన్నట్టున్నాయి!"

"అబ్బా! సి.బి.ఐ. వాళ్లు అన్ని ఏర్పాట్లూ చేశారా?"

"అంటే నీకు తెలియదన్నమాట. ఏమండీ సువర్చల గారూ, కాస్త ఇలా రండి. సూపర్ మార్కెట్టు నుంచి మీరే ఫోన్ చేసి ఈ ఏర్పాట్లు చేయించారా?"

నాకు గొంతు తడారిపోయింది. అతను చాలా ప్రసన్నంగానే అడిగినా నాకు వణుకు ప్రారంభమైంది. "మీ ఫ్రెండ్‌కు డ్యూటీ ముఖ్యం కదా..." అని ఏదో చెప్పబోయా.

"పాండూ! నా మాట విను. సి.బి.ఐ.కి లొంగిపో! అనవసరంగా ఛాన్స్ తీసుకుని ప్రాణాల మీదకు తెచ్చుకోకు!" అన్నారు మా వారు.

"చూడు, శ్రీధర్! యుద్ధంలో కూడా నేనెప్పుడైనా వెనుకడుగు వేయగా చూశావా? మంచికో, చెడుకో ఓ మార్గం ఎంచుకున్నాను. నిబ్బరంగా ముందుకు సాగడమే నా పని. దురదృష్టవశాత్తూ మనం చెరో పక్షానా ఉన్నాం."

"నువ్వీ ఊరు రాకూడదనే దేవుణ్ని ప్రార్థించాను. వస్తే నాకీ ధర్మసంకటం తప్పదని ముందే తెలుసు."

"నీ సంగతి తెలుసులే!" అంటూ గట్టిగా నవ్వి, "నా సంగతీ నీకు తెలుసుగా! ఊపిరున్నంత వరకూ ఛాన్స్ తీసుకుంటూనే ఉంటాను. బయట పోలీసులు లోపలికి వచ్చేట్టయితే ఈ పాటికి ఎప్పుడో వచ్చేసి ఉండేవారు. అంటే నేనిక్కడున్నంత సేపూ క్షేమం అన్న మాట!"

"నిజమే!"

"కానీ ఎల్లకాలం నేనిక్కడే ఉండలేను కదా, బయటికి పోవలసినదే!"

"కానీ అది సాధ్యం కాదు, పాండూ!"

"గుర్తుందా శ్రీధర్, మనం యుద్ధంలో ఉండగా కూడా నువ్వీమాట అన్నావోసారి! కానీ నేనేం చేశాను?"

"గుర్తుంది. కానీ ఇప్పటి పరిస్థితులు వేరు."

"అవును. కానీ శ్రీధర్, నీ తుపాకీ ఎక్కడుంది?"

"లేదు, రిపేరుకిచ్చాను."

"మతి లేదా? ఎవరైనా అంత రిస్క్ తీసుకుంటారా?"

ఈయన విషయమంతా చెప్పుకొచ్చారు- ఎయిర్‌పోర్టులోనే అరెస్టు చేసే ప్లాను గురించీ, పాండు ఇంటికొస్తాడని ఊహించకపోవడం గురించీ.

పాండు ఆలోచిస్తూ ఇంకో రెండు సిగరెట్లు తాగాడు. "చూడు, శ్రీధర్! నువ్వే ఎలాగోలా ఇక్కణ్నుంచి తప్పించాలి. పోలీసులు కవర్ చెయ్యని దారి ఏదో ఒకటి ఉంటుంది. ఆ సంగతి చూడు. లేకపోతే అనవసరంగా సువర్చల గారిని దీన్లో ఇరికించాల్సివస్తుంది!"

"అంటే?"

"ఆవిడ ఉందనే కదా వాళ్లిప్పటి దాకా ఫ్లాటులో చొరబడకుండా ఆగింది!. అందుకని ఆవిణ్ని అడ్డుపెట్టుకుని నేను బయటపడతాను. వాళ్లు అడ్డగిస్తే ఆవిణ్ని కాలుస్తాను. నేను కాల్చడానికి వెరవనివాణ్నని నీకు తెలుసుగా శ్రీధర్?"

నా పై ప్రాణాలు పైనే పోయాయి. లేని నవ్వు పెదాల మీదకు తెచ్చుకుని, "మీరలా ఎన్నటికీ చేయరని నాకు తెలుసు లెండి. ఏదో తమాషాకు.." అనబోయాను.

"తమాషాకు అనడం కాదు. మార్గాంతరం లేనప్పుడు ఏం చేస్తాం? మీరైనా అదే చేస్తారు!" అన్నాడు పాండురంగం నిర్లిప్తంగా.

"సువర్చలా! పాండు విషయం నీకు తెలియదు. కానీ, చూడు, పాండూ! మాట వరసకు సువర్చలను బలి చేసి తప్పించుకున్నావే అనుకో, కానీ ఎన్నాళ్లు? ఆర్నెల్లకో, ఏడాదికో దొరక్క తప్పదు కదా!"

"ఆర్నెల్ల దాకా దొరక్కుండా ఉంటానుగా, అది చాలు నాకు. చూడు, శ్రీధర్! కనీసం మీ ఆవిడ క్షేమం కోరైనా నువ్వు ఏదో ఒకటి చేయాలి."

"సి.బి.ఐ. వాళ్లకు ఫోన్ చేసి బయట పోలీసులను వెనక్కి రప్పించమంటాను."

"కానీ ఆ తర్వాతైనా నన్ను వెంటాడుతారుగా?"

"వాళ్లు డ్యూటీ వాళ్లు చేస్తారు."

నాకు మతి పోతోంది వాళ్ల సంభాషణ వింటూంటే. రాత్రి పదకొండు గంటలవేళ భోజనాలు చేసి, సిగరెట్లు కాలుస్తూ నా ప్రాణాల గురించి పిచ్చాపాటిగా మాట్లాడుకుంటున్నారు. పాండు మా ఇంటికి వస్తున్నాడని అనగానే రుంగారావు అతను బోనులో చిక్కినట్లే అన్నాడు. ఇప్పుడు ఎవరి బోనులో ఎవరు చిక్కారో నాకు అర్థం కావటం లేదు. మా చుట్టూ పాండు ఒక వలయం గీస్తే అతని చుట్టూ పోలీసులు ఇంకొక వలయం గీశారు. ఈ వలయాల వలల్లో ఎవరు గేలం? ఎవరు చేప?

"పాండూ! నువ్వు సురక్షితంగా బయటపడటం ఎలాగా అని కనీసం డజను ప్లాన్లు వేసి చూశాను. నీ తరఫు నుంచి, ఊహూఁ, ఒక్కటీ పనికి రాదు!"


"పోలీసు ఆపితే ఎవడైనా సరే నోరెత్తకుండా

## అతి మంచితనం వద్దు!

"నిర్మాతల శ్రేయస్సును కోరుకున్నప్పుడే ఎవరైనా మంచి ఆర్టిస్టుగా మిగులుతారు. నేనూ అలాగే పేరు తెచ్చుకోవాలనుకుంటున్నాను!" అన్నాడు కృష్ణ తనయుడు, యంగ్ హీరో మహేష్‌బాబు.

"నా కెరీర్‌కి ఇబ్బంది కలగనంతవరకూ నిర్మాతలకు నా పూర్తి సహాయ సహకారాలను అందిస్తాను. కానీ అతి మంచితనానికి పోయి దెబ్బతినను!" అని ఖరాకండిగా చెప్పాడాయన. బహుశా తన తండ్రిని చూసి ఈ నిర్ణయం తీసుకున్నాడేమో కదా!

-వల్లి



వస్తాడు. కాస్త దూరం వెళ్లాక పోలీసుల ప్రమాదం లేదనుకున్నాక మిమ్మల్ని వదిలేస్తాను..మీరు ఇంటికి వచ్చేద్దురుగాని."

"అసలు నువ్వు వెనక దారి నుంచి వెళ్తే పోలీసులకు అనుమానం రాదూ?" అన్నారు మా వారు.

"దాన్ని గురించి కూడా ఆలోచించాను. నువ్వు పోలీసువని నేను కనుక్కున్నానన్న విషయం వాళ్లకింకా తెలియదు. అందువల్ల మనం వేషాలు మార్చుకున్నా సంగతి వాళ్లు పసిగట్టలేరు. అసలా ఆలోచన వాళ్లకు తట్టనే తట్టదు. నేను వెళ్లి 'పాండు ముందుగా గుమ్మం నుంచి వెళ్లిపోయే హడావుడిలో ఉన్నాడు. మేం ఇద్దరం మిమ్మల్ని హెచ్చరించడానికి వచ్చాం' అంటాం. దెబ్బకు వాళ్లంతా ముందు గుమ్మం వైపు పరిగెడతారు. నేనూ, సువర్చలా జారుకుంటాం.

"సువర్చల కూడా ఎందుకు వచ్చింది అని అడిగితే?"

"లోపల అతనితో ఒక్కత్తీ ఉండటానికి భయపడింది అని చెప్తాం!"

"నీ ప్లాను నాకేమీ నచ్చలేదు. తర్వాత నీ ఇష్టం. సువర్చల విషయంలో మాత్రం జాగ్రత్త. తొందరపడి ఏమీ చెయకు!" అన్నారు మా వారు. ఆయన నిర్లిప్తత చూస్తే నాకు కోపం వచ్చింది. ఆయన మేధాశక్తినీ, ముందు చూపునూ మెచ్చుకుంటాను కానీ, ఇవాళ మాత్రం ఆయన తెలివితక్కువతనం చూస్తే మండుతోంది. కానీ ఈ బోనులో ఎవరి పాత్రలేమిటో, ఎవరేం చేయాలో తెలియకుండా పోయింది.

పాండు ఈయన యూనిఫాం వేసుకోవడం అయిపోయింది. తుపాకీ ఒకసారి చెక్ చేసుకుని నాకేసి తిరిగి, "పదండి పోదాం!" అని, "శ్రీధర్! సాధ్యమైనంత వరకూ నోరెత్తకుండా ఉండు. మీ ఆవిడ గురించి కాస్త ఆలోచించు!" అన్నాడు షేక్‌హాండ్ ఇస్తూ.

"శ్రీధర్! చిత్రం, చూశావా? నువ్వు నన్ను దీన్లో ఇరికించినా నువ్వంటే నాకు కోపం రావటం లేదు. తమాషాగా ఉంది కదూ?"

"భలేవాడివే, ఇరికించింది నువ్వు! ఇక్కడికి రావడం దేనికి, నాకు తెలిబరచడం దేనికి?"

"బాగుంది, నువ్వు పోలీసు వాడివవుతావని కల గన్నానా?" అని నవ్వుతూ అంటూండగానే పాండు భ్రుకుటి ముడిపడింది. "అవునూ... నువ్వు పోలీసు మనిషివి. నా వెంటపడ్డ సి.బి.ఐ. కాపలా ఉన్న వాళ్లకు నువ్వెవరో సరిగ్గా తెలిసే అవకాశం లేదు. అవునా?" అన్నాడు.

"అవును!" అన్నారు ఈయన. నిజాయితీ మూర్తీభవించడం అంటే ఇదే కాబోలు! అంతా చేసి నా చావుకొచ్చింది!

"నువ్వో పని చేయి. కిటికీ సందుల్లోంచి ముందు వైపూ, వెనుక వైపూ చూసి కాపలా వాళ్లలో నిన్ను గుర్తుపట్టే వాళ్లున్నారేమో చెప్పు. అబద్ధం ఆడవులే, నాకు తెలుసు, కానీ డ్యూటీ, గీటీ అంటూ అబద్ధం చెప్పావో మీ ఆవిడకే డేంజర్! నువ్వు చూసి రా. నాకు తట్టిన ప్లాన్ నేను చెబుతా!" అన్నాడు పాండు.

మా వారు చూసి వచ్చారు. "నన్నెరిగిన వాళ్లెవరూ లేనట్టున్నారు!" అన్నారు సోఫాలో కూలబడుతూ.

"సరే, అయితే నా ప్లాన్ విను. నీ యూనిఫాం వేసుకుని వెనక గుమ్మం ద్వారా నేను బయటపడతాను. సువర్చల నాతో వస్తుంది. బాగా దగ్గరగా నడుస్తాం. నా రివాల్వర్ సువర్చలకు తగులుతూనే ఉంటుంది. నువ్వు గానీ, ఆవిడ గానీ ఏదైనా సైగలు చేశారా, తుపాకీ పేలుతుంది, ముందే చెప్తున్నా!"

నేను కంగారుపడ్డాను. "అలాంటివేమీ చేయను కానీ నన్నెక్కడికి తీసుకెళ్తారు?"

"చెప్తానుండండి. మనిద్దరం అలా నడుచుకుంటూ పక్క వీధికి వెళ్లాక ఓ టాక్సీ ఆపుతాను."

"నువ్వూ కాస్త ఆలోచించు!" అన్నారు మా వారు చిరునవ్వుతో.

"పాండురంగం గారు మంచివారు లెండి. నాకేం జరగదు. క్షేమంగా తిరిగి వస్తా!" అన్నాను బింకంగా. ఆయన నవ్వి నా తల నిమిరారు. వెళ్లి సోఫాలో కూర్చున్నారు తాపీగా.

అయిదు నిమిషాల తర్వాత అంత తాపీగానూ బయటకు నడిచివచ్చారు. ఈలోగా మా మీద పోలీసులు టార్చ్ వేయడం, ఒక్క ఉదుటున పాండు మీద పడి రెక్కలు విరిచి కట్టిపడేయడం, తుపాకీ లాక్కోవడం, నన్ను రక్షించడం జరిగిపోయాయి.

మా వార్ని చూస్తూనే, "ఏరా శ్రీధర్, నీకు తెలిసున్న వాళ్లెవరూ లేరని అబద్ధం చెప్పావు కదూ?" అన్నాడు పాండు కోపంగా.

"లేదు, నిజమే చెప్పాను."

"మరి యూనిఫాంలో ఉన్నది నువ్వు కాదని ఎలా తెలిసిందిరా వాళ్లకు?"

"నువ్వే చెప్పావుగా పాండూ, నేను పోలీసుననే విషయం నీకు తెలియదనే వాళ్లకు చెప్పారు. అలాంటప్పుడు నేను సివిలియన్ డ్రెస్ లోంచి నీ ఎదురుగా యూనిఫాం వేసుకుని పోలీసునని చాటి చెప్పుకోనని వాళ్లకు తెలుసు. ఎవరైనా యూనిఫాం వేసుకుని బయటకు వచ్చారంటే దాని అర్థం ఏమిటి? అది నేను కాదు!"

"హారినీ! ఈ విషయం నాకు తట్టనేలేదు!" అన్నాడు పాండు నిర్ఘాంతపోతూ.

"నాకు తట్టింది. అందుకే నిబ్బరంగా సువర్చలను నీతో పంపాను!" అన్నారు మా వారు.

మా వారి మేధాశక్తికి నాకెంతో గర్వం కలిగింది. దగ్గరగా చేరి గట్టిగా కౌగలించుకున్నాను. ■

## జయసుధ 'హాండ్సప్'!



'కలికాలం, అదృష్టం' చిత్రాల తరువాత నాలుగు సంవత్సరాల విరామానంతరం ప్రముఖ నటి జయసుధ జె.యస్.కె. మూవీస్ బానర్‌పై సొంతంగా సినిమా నిర్మిస్తోంది. 'మనీ, పట్టుకోండి చూద్దాం' చిత్రాలద్వారా జయసుధను సరికొత్త తరహాలో చూపించిన దర్శకుడు శివనాగేశ్వరరావు దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకి 'హాండ్సప్' అనే పేరును నిర్ణయించారు. పూర్తి వినోదాత్మకంగా ఈ సినిమా తయారవుతోందని జయసుధ చెప్పారు.

-వల్లి

